JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి I శనివారం 03-01-2026
Medchal - Malkajgiri I Saturday 03-01-2026
Follow: jayabherinews
సంపుటి : 02 I సంచిక : 218
పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 218 I Pages : 8 I ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com



# ఇర్కోడ్ లిఫ్ట్ పనులు పూర్తి చేయండి

- 21 గ్రామాలకు, 10వేల మంది రైతు కుటుంబాలకు మేలు
- బీడు భూములు పచ్చదనాన్ని సంతరించుకుంటాయి
- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు




**జయభేరి, సిద్దిపేట :**

సిద్దిపేట జిల్లాలోని మల్లన్న సాగర్ ద్వారా మూడు నియోజకవర్గాలకు సాగు నీరు అందించే ఇర్కోడ్ లిఫ్ట్ పథకం. ఇర్కోడ్ లిఫ్ట్ పూర్తి అవుతే 17వేల ఎకరాలకు సాగు నీరు వస్తుంది. 21 గ్రామాలకు, 10వేల మంది రైతు కుటుంబాలకు మేలు జరుగుతుంది. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ వ్రాసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు. సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లోని బీడు భూములను సస్యశామలం చేయడానికి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మించడం జరిగింది. అందులో భాగంగా ఇర్కోడ్ లిఫ్ట్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని పనులు వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి

...మిగతాది 2 లో

# ఏపీలోని రైతులందరికీ కానుక



**జయభేరి, విజయవాడ, జనవరి 2 :**

ఏపీలో జనవరి 2 తేదీ నుంచి రైతులకు కొత్త పట్టదారు పాపు పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఈ నెల 9వ తేదీ వరకు వీటిని రాష్ట్రంలోని రైతులందరికీ అందించనుంది. ఆలోపు పూర్తి చేయాల్సిందిగా అధికారులకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు కూడా వెళ్లాయి. ప్రభుత్వ రాజముద్రతో కూడిన ఈ కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను రైతులందరికీ ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. జనవరి 2వ తేదీన రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. వీటిని తీసుకోవాలంటే రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. సిబ్బంది నేరుగా ఇంటింటికి తిరిగి రైతులకు అందిస్తున్నారు.


**ప్రభుత్వ రాజముద్రతో..**

ఈ కార్యక్రమంపై శుక్రవారం సచివాయలంలో సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ ఎలా జరుగుతుందనే దానిపై మంత్రులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అనేవి రైతులకు ఇస్తున్న న్యూ ఇయర్ కానుక అని అన్నారు. ఎన్నికల సమయంలో కొత్త పాసు పుస్తకాలు ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని, ఆ హామీని ఇప్పుడు నెరవేర్చుకున్నట్లు తెలిపారు. రీ సర్వేలో తప్పులు సరిదిద్దిన తర్వాత కొత్త పాసు పుస్తకాలు అందించినట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సీఎం ఫొటోను ముద్రించి ఇచ్చిందని, తాము ప్రభుత్వ రాజ ముద్రతో మాత్రమే కొత్త వాటిని ఇచ్చినట్లు చెప్పారు.

**22 లక్షలు పుస్తకాలు పంపిణీ**

రీ సర్వే పూర్తైన గ్రామాల్లోని రైతులకు కూడా కొత్త పాసు పుస్తకాలు అందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 22 లక్షల పాసు పుస్తకాలను రీ సర్వే పూర్తైన గ్రామాల్లో రైతులకు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ రాజముద్రతో ఉన్న కొత్త పాసు పుస్తకాలను చూసి రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

మార్చి 31లోగా అంచనాలు సిద్ధం చేసి టెండర్లు పిలిచి మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు అభివృద్ధి పనులు ప్రారంభించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మహానగర అభివృద్ధికి మూసీ నది పునరుజ్జీవం అత్యంత కీలకమని స్పష్టం చేశారు.



## ప్రపంచస్థాయి నగరంగా
# తీర్చిదిద్దాలనేదే మా సంకల్పం

2 లో

- ఓల్డ్ సిటీని మేం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు
- పేదలకు మంచి ఇండ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దాం
- మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరం
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్ :**

ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ఇప్పటికీ హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి. ఆగర్భ శ్రీమంతుల ఫామ్ హౌజుల డ్రైనేజీతో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లొంకలుపుతుంటే ఉక్కు పాదం మోపామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో రేవంత్ మాట్లాడుతూ.. మూసా, ఈసా నదుల సంగమం వద్ద మహాత్మా గాంధీ అస్థికలు కలిపిన చోట బాపూ ఘాట్ నిర్మించారు. మానవ నాగరికత నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి చెందింది. కాకతీయుల నుంచి నిజాం నవాబుల వరకు సాగు, తాగు నీటి అవసరాలతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా ప్రాజెక్టులు నిర్మించారు.



- నన్ను గెలిపించారు.. మీ గెలుపు కోసం నేను కూడా కష్టపడతాను
- నువ్వు లీడర్లను గౌరవిస్తేనే.. నిన్ను కార్యకర్తలు గౌరవిస్తారన్నారు
- మున్సిపల్ ఎన్నికల సన్నాహాక సభలో ఎంపి ఈటల రాజేందర్

## అజేయమైన శక్తిగా ఎదగాలి
# గ్రూపులు బువ్వ పెట్టవు

**జయభేరి, మేడ్చల్, జనవరి 2 :**

రాజకీయ నాయకుడికి గెలవడమే అంతిమ గీటురాయి సుపరిపాలన, ప్రజలు మెచ్చే పాలన అందించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని ఈటల రాజేందర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహాక సభలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ మన పరివార క్షేత్రాలు అనేక సమస్యల మీద కొట్లాడుతాయి. కానీ వాటిని పరిష్కరించే సత్తా అధికారంలోకి వస్తేనే ఉంటుంది. అనేక సంవత్సరాల స్వప్నం 370 ఆర్టికల్ రద్దు కేంద్రంలో ప్రభుత్వం ఉండటంవల్లనే సాధ్యమైంది. రామాలయం కోసం అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారు, వేలమంది జైల్లో మగ్గారు. చివరికి అది ఫుల్ ఫిల్ అయింది అంటే కేంద్రంలో మన ప్రభుత్వం ఉండటం వల్లనే. అధికారం రాకపోతే.. మనం గెలిచిన వారి ఇంటి ముందు కాపలాకాయాల్సిందే నన్నారు. మస్కా కొట్టి పని చేయించుకునే పరిస్థితి పోవాలంటే మనం గెలవాలి. దుర్మార్గన్ని ఆపగలిగే శక్తి అధికారానికే ఉంటుంది. నేను ఎంపీగా గెలిచానంటే అది మీ అందరి అండతోనే. నా 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో.. హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్క ఎంపీపీ కానీ.. ఒక్క జడ్పిటిసి కానీ..

...మిగతాది 2 లో

## తెలుగు రాష్ట్రాల జల వివాదాల
# పరిష్కారానికి కేంద్రం కమిటీ



**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీ జలాల వినియోగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ అంశాలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలు సూచించేందుకు జల్ శక్తి మంత్రిత్వ శాఖ ప్రత్యేక కమిటీని నోటిఫై చేసినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. సహకార ఫెడరలిజం స్ఫూర్తితో గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో నీటి సమస్యలపై చర్చలు జరిపేందుకు కేంద్రం అవసరమైన వేదికను కూడా కల్పిస్తోందన్నారు.

**కృష్ణా జల వివాదంపై కేంద్ర చర్యలు**

కృష్ణా నది జలాల వివాద పరిష్కారానికి 2023 అక్టోబర్ 6న కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2కు అదనపు టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసినట్లు కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రెండేళ్ల గడువు 2025 ఆగస్టు 1తో ముగిసినప్పటికీ, కృష్ణా జలాల వినియోగంపై చర్చలు ఇంకా

...మిగతాది 2 లో

# దేశాల నుంచి అమెరికాకు ఎవరూ వెళ్లలేరు



**జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 2 :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2026 జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వచ్చేలా మొత్తం 39 దేశాలపై ప్రయాణ నిషేధాన్ని విధిస్తూ కొత్త ఉత్తర్వులు జారీ చేశారు. అమెరికా జాతీయ భద్రతను కాపాడటం, ఉగ్రవాద ముప్పులను అడ్డుకోవడమే లక్ష్యంగా అధ్యక్షుడు ట్రంప్ ప్రయాణ

...మిగతాది 2 లో

# మవోయిస్టు అగ్రనేత బర్సే దేవా లొంగుబాటు



**జయభేరి, హైదరాబాద్ :**

మావోయిస్టు పార్టీ అగ్రనేత బర్సె దేవా అలియాస్ సుక్కా పోలీసులకు లొంగిపోయాడు. కానీ అధికారికంగా రాష్ట్ర పోలీసు వర్గాలు ఇంకా ధృవీకరించ లేదు. చత్తీస్గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ...ఈ నాలుగు రాష్ట్రాల్లో ఎక్కడ సరెండర్ కావాలనే అంశంలో సుదీర్ఘంగా ఆలోచించిన అనంతరం కొత్తగూడెం జిల్లా పోలీసుల ద్వారా రాయబారం నడిపి లొంగిపోయినట్లు తెలిసింది. ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా పోలీసుల నుంచి ప్రకటన వెలువడే అవకాశమున్నది. హిడ్మా ఎన్కౌంటర్కంటే ముందే ఆయన లొంగిపోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు చత్తీస్గఢ్ పోలీసు వర్గాలు తెలిపాయి. హిడ్మా ఎన్కౌంటర్ అనంతరం ఆ ప్రక్రియ వేగవంతమైందని తెలిపాయి. ఆయనపై రూ. 50 లక్షల రివార్డు ఉన్నది.

# కవితకు ఓటు.. ఎవరికి చేటు...



**జయభేరి, హైదరాబాద్, జనవరి 2 :**

తెలంగాణ రాజకీయాల్లో 2026 సంవత్సరం సరికొత్త సమీకరణాలకు వేదిక కాబోతోంది. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీకి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ లేదా బీజేపీ కంటే కూడా సొంత ఇంటి నుంచే

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే మా సంకల్పం

1908 లో నగరాన్ని వరద ముంచెత్తితే, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిజాం సర్కారు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించింది. మూసీ నది ప్రక్షాళనపై ఎన్ని విమర్శలు వచ్చినా వెనక్కి తగ్గకుండా ముందుకు వెళ్లాం. లండన్ థేమ్స్ రివర్, న్యూయార్క్ జపాన్, సౌత్ కొరియా, సింగపూర్ లాంటి దేశాలను పర్యటించాం.

ప్రపంచస్థాయి నగరాలన్నీ నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకున్నాయి. గుజరాత్ సబర్మతీ నది ప్రక్షాళన సమయంలో 60 వేల కుటుంబాలను తరలించారు. ఉత్తర్ ప్రదేశ్ లో గంగా నది ప్రక్షాళన చేసి రివర్ ఫ్రంట్ కట్టుకున్నారు. బీజేపీ నాయకులు వాటిని అభివృద్ధి మంత్రంగా ప్రచారం చేసుకున్నారు. మేం వాటిని వ్యతిరేకించలేదు. తప్పుపట్టడం లేదు. మూసీ కాలుష్యం కారణంగా నల్లగొండ జిల్లా ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు. కంపెనీల కలుషితాల నుంచి జంతువుల కళేబరాల వరకు మూసీలో కలుస్తున్నాయి.. మూసీ పరీవాహక ప్రాంత మహిళలు గర్భం దాల్చలేకపోతున్నారని వైద్యులు చెప్పిన పరిస్థితి వుంది. ప్రపంచ నగరాలు అభివృద్ధి చెందుతున్న విధానాలను చూశాక మూసీలో శుద్ధమైన నీరు ప్రవహించాల్సిందేనని ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం . కన్సల్టెన్సీలను అపాయింట్ చేసుకుని మూసీ ప్రక్షాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పామని అన్నారు.

బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ రెండు నదులు కలిసే చోట వి షేప్ లో అభివృద్ధి జరుగుతోంది. గోదావరి జలాలను తరలించి మూసీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనుకుంటున్నాం. 20 TMC లలో 15 టీఎంసీలు తాగు నీటి అవసరాలకు, 5 టీఎంసీలు మూసీలో నిరంతరం శుద్ధమైన నీరు పాటించేందుకు ఉపయోగించాలనుకుంటున్నాం. మూడు నదుల సంగమంగా బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ ను అభివృద్ధి చేయబోతున్నాం. మార్చి 31 లోగా అంచనాలు సిద్ధం చేసి టెండర్లు వేసి అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. ఏడీబీ బ్యాంకు రూ. 4 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. గాంధీ సరోవర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతించింది. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని భావిస్తున్నాం. ఓల్డ్ సిటీని మేం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. ఓల్డ్ సిటీ ఒరిజినల్ సిటీ.. ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతాం. కొంతమంది నన్ను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారు. రియల్ ఎస్టేట్ కూడా ఒక ఇండస్ట్రీ. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుంది. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుంది. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరం. నేను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారు. నిజాలు ప్రజలకు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకని ప్రశ్నించారు.

మూసీ ప్రక్షాళన చేయాలని వాళ్ల బీఆరెస్ ఎమ్మెల్యేలు కూడా కోరుతున్నారు. మూసీ పరీవాహక ప్రాంత పేదలకు మెరుగైన వసతులు కల్పిస్తామంటే వాళ్లు అలాగే ఉండాలన్నట్లుగా విపక్షం ప్రవర్తిస్తున్నది. మంచిరేవుల దగ్గర మూసీ పరివాహకంలో ఉన్న పురాతన శివాలయాన్ని అభివృద్ధి చేయబోతున్నాం. మూసీ పరివాహకంలో గురుద్వార్, మసీదు, చర్చిలను నిర్మించి మత సామరస్యాన్ని చాటబోతున్నాం. డీపీఆర్ సిద్ధమయ్యాక అందరి సలహాలు, సూచనలు తీసుకుంటాం. గాంధీ సరోవర్ నిర్మాణానికి డిఫెన్స్ ల్యాండ్ ఇవ్వడానికి కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ సూచనప్రాయంగా అంగీకరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు నా సూచన. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పండి. పేదలకు మంచి ఇండ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దాం. హైదరాబాద్ ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే మా సంకల్పం. మేం మంచి పని చేయాలనుకుంటున్నాం... మీ సూచనలు సలహాలు ఇవ్వండని అన్నారు.

## అజేయమైన శక్తిగా ఎదగాలి..

ఒక మున్సిపల్ చైర్మన్ కానీ... నీటి సంఘాల చైర్మన్లు సింగిల్ విండో చైర్మన్లు ఏదీ ఓడిపోలేదు. వయసు, రాజకీయ జీవితం చిన్నదే అయినా.. తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా కొట్లాడాను.. ఒక 40 ఎలక్షన్స్ కు ఇంచార్జిగా పనిచేశాను.గెలవాలంటే మొట్టమొదటిగా.. మంచి అభ్యర్థిని ఎంపిక చేయండి అని పిలుపునిచ్చారు. సామాజిక వర్గాల సమీకరణ మర్చిపోవద్దు. వాతావరణ కల్పన జరగాలి. ఎదుటివారికి చెమటలు పట్టించాలి.

గట్టి లీడర్లను పార్టీలో చేర్చుకోవాలి. భారతీయ జనతా పార్టీ 2 ఎంపీ సీట్లు గెలిస్తే అది ఒకటి గుజరాత్ నుంచి ఇంకోటి తెలంగాణ నుంచి.. ఇప్పుడు గుజరాత్ ఎక్కడ ఉంది తెలంగాణ ఎక్కడ ఉంది ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఒక పెద్ద మనిషి మమ్మల్ని హెచ్చరించారు. 27 ఏళ్ల తర్వాత కూడా గుజరాత్ లో మళ్లీ అధికారంలోకి వస్తే..45 ఏళ్ల తర్వాత కూడా తెలంగాణలో అధికారం వస్తుందో రాదో అనే సంశయంలో ఉన్నారు అని అన్నారు. పార్టీలో చేరిన లీడర్లను గౌరవించండి అక్కున చేర్చుకోండి కాకులు గద్దల లెక్క పొడవకండి. రాజకీయాల్లో విశాల హృదయంతో ఉండాలి, గొప్పగా ఆలోచించాలి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. బీజేపీ నేతలు కూడా అలా ఆలోచన చేయాలన్నారు. పరిపక్వత పెరగాలి కలిసి పనిచేయాలి. స్థానికంగా గ్రూపులు మంచివి కావు. గ్రూపులు బువ్వ పెట్టవు. ఉన్న శక్తే తక్కువ ఇందులో గ్రూప్స్ అవసరమా ? తెలంగాణ ఉద్యమం కోసం కాళ్ళ మీద పడి నాయకులను కాపాడుకున్నాం. వేరే పార్టీ వారిని తెచ్చుకున్నాం, ఎన్నికల్లో గెలిపించుకున్నాం. మల్కాజిగిరి పార్లమెంట్ లో 1992 నుండి ఉంటున్న నన్ను నాన్ లోకల్ అని ప్రచారం చేస్తున్న వారిని పట్టించుకోవద్దు.

25 ఏళ్ల నుండి పార్టీని నమ్ముకునే పని చేసే నిజమైన కార్యకర్తకు పిల్లల ఫీజు కట్టే డబ్బులు కూడా ఉండవు. పార్టీ బలంగా ఉంటే గెలవడానికి పైసలు అక్కర్లేదు. కేవలం డబ్బుతోనే రాజకీయాలు నడవవన్నారు.. నేను పొత్తుల సద్దిని. మోడీ ప్రధానమంత్రి అయితేనే దేశం సుభిక్షంగా ఉంటుందని దేశవ్యాప్తంగా ఒక వేవ్ వచ్చింది. ఈటల రాజేందర్ వల్ల కొంచెం ఎక్కువ ఓట్లు రావచ్చు కానీ గెలిచింది మాత్రం మోదీ వల్లనే. ఆ వేవ్ ను మనకు అనుకూలంగా మార్చుకోవడం వల్లనే నాలుగు లక్షల మెజారిటీ వచ్చింది. గౌరవం పరస్పరంగా ఉండాలి. నువ్వు లీడర్లను గౌరవిస్తేనే.. నిన్ను కార్యకర్తలు గౌరవిస్తారన్నారు.

బీజేపీ అజేయమైన శక్తిగా ఎదగాలి. నన్ను మీరు గెలిపించారు. మీ గెలుపులో ఉడత భక్తిగా సాయం చేస్తా.నా చేతులు దండం పెట్టడానికి అలవాటు పడ్డాయి. నాకు ప్రజలే దేవుళ్ళు. మీకోసం ఎన్నిసార్లయినా దండం పెడతా. మంచికి ఎప్పుడూ గొప్ప స్థానం ఉంటుంది. మన కొట్లాట వల్ల జిహెచ్ ఎంసిలో మన కార్పొరేటర్స్ కి 300 కోట్ల నిధులు వచ్చాయి. బీజేపీ లెటర్ ప్యాడ్ మీద లెటర్ పెడితే కోట్ల నిధులు వచ్చాయి. మోడీ ఎప్పుడూ నేను ఇచ్చిన అనరు, నేను సేవకుడిని మాత్రమే.. ప్రజలే యజమానులు అని అంటారు. ఇక్కడున్న సంకుచిత వాదులు మాత్రం నేను ఇచ్చిన అంటారు. గెలుపే లక్ష్యంగా పనిచేయడం నుండి నేను మీకు అండగా ఉంటాను. జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, నందా రెడ్డి, చంద్రారెడ్డి శోభమ్మ, రామోజీ, సురేష్, మోహన్ రెడ్డి, సుధాకర్, లక్ష్మమ్మ, శైలజ, వెంకటరెడ్డి, శ్రీనివాస్, పావని తదితరులు పాల్గొన్నారు.

## ఇర్కోడ్ లిఫ్ట్ పనులు పూర్తి చేయండి

ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ వ్రాసారు. మల్లన్న సాగర్ రిజర్వాయర్ పరిధిలో 2020 సంవత్సరం నుండి కొత్త ఆయకట్టును సృష్టించుకున్నామని. అయితే సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల్లో రిజర్వాయర్ మట్టానికి ఎత్తులో ఉన్న 17,377 ఎకరాల భూమికి సాగు నీరు అందడం లేదని దీనికోసం మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇర్కోడు లిఫ్ట్ పనులను చేపట్టామని పేర్కొన్నారు. 2023 వరకు 95శాతం పనులు పూర్తి చేశాం. మరో 5శాతం పంపు హౌస్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని.

ఈ లిఫ్ట్ పనులను పూర్తిచేస్తే సిద్దిపేట నియోజకవర్గంలోని 6 గ్రామాలు, 4వేల 244 ఎకరాల ఆయకట్టు, దుబ్బాక నియోజకవర్గంలో 13గ్రామాలు 11వేల 607 ఎకరాల అయకట్టు, గజ్వేల్ నియోజకవర్గంలో రెండు గ్రామాలు 1526 ఎకరాల ఆయకట్టు మొత్తం 21 గ్రామాలు 17 వేల 377 ఎకరాల ఆయకట్టు కు సాగు నీరు అందుతుంది, దాదాపు 10వేల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.. బీడు భూములు పచ్చదనాన్ని సంతరించుకుంటాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగు అని పదేపదే మీరు చెబుతున్న మాటలు నిజం కావాలంటే ఇర్కోడు లిఫ్టు పనులను వెంటనే చేపట్టి రైతు లకు మేలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రసవత్తరంగా.. బెంగాల్ రాజకీయం

**పశ్చిమ బెంగాల్ ప్రస్తుతం ఒక నిర్ణయాత్మక రాజకీయ పర్వంలో ఉంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్రం సిద్ధమవుతోంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ 2011లో లెఫ్ట్ ఫ్రంట్‌ను ఓడించినన తర్వాత తొలిసారిగా రాష్ట్ర రాజకీయ వాతావరణం కాస్త గందరగోళంగా, అస్థిరంగా ఉంది. ఒకప్పుడు మమతా బెనర్జీకి ఎదురులేదు. ఆమె వ్యక్తిత్వం, మార్పు తీసుకువస్తానన్న ఆమె వాగ్దానం చుట్టూ తిరిగిన రాజకీయ కథనం ప్రస్తుతం మరింత గందరగోళాన్ని ప్రతిబింబిస్తోంది.**

15 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఎంసి సర్కార్‌కు ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగానే ఉంది. ఇక బిజెపి రాష్ట్రంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఒకప్పుడు దాదాపు కనుమరుగైన స్థితినుంచి వామపక్షాలు కోలుకుని కాస్త తమ ఉనికిని చాటుకుంటున్నాయి. ఇక కోల్‌కతా సివిల్ పోల్స్ ఫలితాలు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా రోడ్ షోలు సంస్థాగత జోక్యం, రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో మారుతున్న రాజకీయ సెంటిమెంట్లు రాబోయే ఎన్నికల ఫలితాలు 2021 మాదిరిగా ఉండబోవని సూచిస్తున్నాయి. ఈసారి ఎన్నికల్లో రాజకీయచిత్రం మారవచ్చు. త్రిముఖ పోటీలే ఉండవచ్చు. ప్రతి పార్టీ మరో పార్టీతోనే కాక, సొంత పార్టీలో తిరుగుబాటుదారులతో గట్టి పోటీ ఎదుర్కొనే పరిస్థితి రావచ్చు. 15 ఏళ్ల పాలన ప్రభుత్వ వ్యతిరేకతనే కాదు పాలకులకు అలసటను కూడా తెస్తుంది. ప్రభుత్వ నియామకాల్లో అవినీతి ఆరోపణలు, స్థానిక విద్యుత్ బ్రోకర్లపై పెరుగుతున్న ఆగ్రహం, సంక్షేమ పథకాల లబ్ధి పంపిణీలో రాజకీయ జోక్యంపై ఆందోళనలు ఉండనే ఉన్నాయి. ఒకప్పుడు భావోద్వేగశక్తిగా, విప్లవాత్మకంగా భావించిన మా మాటీ మనుష్ కథనం ఆరోపణలకు కేంద్రంగా మారింది. అధికార వికేంద్రీకరణ వల్ల కొన్ని చోట్ల నియంత్రణ మరింత కఠినంగా మారింది. అయినా, బెంగాల్‌లో ప్రభుత్వ వ్యతిరేకత అంత తీవ్ర స్థాయిలో లేదు. వ్యవస్థపై అసంతృప్తి ఉన్నా, మమతా బెనర్జీని తిరస్కరించే అంతగా మారలేదు. రాష్ట్రంలో పేద కుటుంబాలకు అండగా మమతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్ష్మీ భండార్, కన్యశ్రీ, స్వాస్థ్యా సతి, రూపశ్రీ వంటి సంక్షేమ పథకాలు ఆమెకు వ్యక్తిగతంగా తిరిగి అధికారం అందించే గ్యారంటీగా నిలుస్తున్నాయి. బెంగాల్‌లో ఉన్న సెంటిమెంట్ ప్రభుత్వంలో మార్పును డిమాండ్ చేసే స్థాయిలో లేదు. టిఎంసి ప్రభుత్వం స్థానిక నాయకత్వంపై వస్తున్న ఆరోపణలను చక్కదిద్ది, సజావుగా సంక్షేమం అందేటట్లు చూడగలమని ఒప్పించాలి. ప్రభుత్వం మనుగడ సాగించాలంటే ఇది తప్పదు. మమతా బెనర్జీ ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించి, అధికారం తిరిగి చేజిక్కించుకునేందుకు తగిన విధంగా మార్చగలరా అన్నదే అధికార పార్టీ ఎదుర్కొంటున్న ప్రశ్న. కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో సంక్లిష్టతకు తగిన సమాధానం దొరికింది. టిఎంసి విజయం సాధించి మహా నగరంపై తన నియంత్రణ నిలుపుకుంది. పాలక పార్టీకి ప్రస్తుతానికి ముఖ్యమైన ఆధిక్యత లభించింది. కోల్‌కతా కేవలం ఓ నగరం కాదు. రాజకీయంగా బలమైన ఘనమైన అడ్డా. దానిని నిలుపుకోవడం వల్ల క్షేత్రస్థాయిలో విమర్శలు, ఎన్నికలలో ఓటర్ల మద్దతు తగ్గుతుందన్న వాదనలో అర్థం లేదనే ప్రభుత్వ ధీమాకు బలం చేకూరింది. బిజెపికి సంబంధించినంత వరకూ స్థానిక ఎన్నికలు ఆ పార్టీ సంస్థాగత లోపాలను బయటపెట్టాయి. గత పార్లమెంటరీ



ఎన్నికల్లో పార్టీ దీటైన బలాన్ని ప్రదర్శించినా, నగర రాజకీయాల యంత్రాంగంలో తనను మమేకమైపోయేందుకు చేస్తున్న కృషిలో అది చాలా కష్టపడింది. వార్డు స్థాయి నుంచి సంస్థాగతంగా బలోపేతం కాకపోవడం అభ్యర్థుల ఎంపికలో లోపాల వల్ల బిజెపి చెప్పినంత బలంగా తనను తాను నిరూపించుకోలేకపోయింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదేపదే పర్యటనలు, రోడ్ షోలు, ఘనమైన ప్రసంగాలు, ఈ లోపాన్ని సవరించడమే లక్ష్యంగా పెట్టుకుని సాగాయి. బెంగాల్‌ను కైవసం చేసుకోవడం తమ పరిధికి మించిన పనిగా అంగీకరించేందుకు బిజెపి ఇష్టపడడం లేదని ఆయన ఉనికి సూచిస్తోంది. ఈ రోడ్ షో వల్ల రెండు ప్రయోజనాలు. అవి పార్టీ కేడర్‌ను ఉత్తేజపరుస్తాయి. కేంద్ర నాయకత్వం తమకు రాష్ట్రంలో అండగా ఉందని మద్దతుదారులకు భరోసా కల్పిస్తాయి. అయినా, రాష్ట్రంలో నమ్మకమైన నాయకత్వం నిర్మాణంలో, అంతర్గత వర్గ వివాదాలు, అస్థిరతను చక్కదిద్దడంలో ఇటువంటి ప్రయోగాలు ఏమాత్రం పనిచేస్తాయనే ప్రశ్న మిగిలే ఉంది. బిజెపి ప్రచారం ఎక్కువగా శాంతి భద్రతలు పరిరక్షణ, రాజకీయ హింసను నిర్మూలన, సుస్థిరమైన పాలన వంటి వాగ్దానాలకే పరిమితమైంది. అయితే, దానిని విజయం అది ఏ మేరకు బెంగాల్ నిర్దుష్ట మోడల్ పాలన అందించగలదనే అంశంపైనే ఆధారపడి ఉంది. మరోపక్క, లెఫ్ట్ ఫ్రంట్ ఆచీతూచి అడుగులు వేస్తూ తన బలాన్ని పెంచుకునే స్థితిలో ఉంది. దీనిని పునరుజ్జీవనం గా అనలేం కానీ, పూర్తిగా తోసిపుచ్చలేం. కోల్‌కతా, అనేక జిల్లాలలో లెఫ్ట్ ఫ్రంట్ ఓట్ల షేర్ మెరుగైంది. టిఎంసి, బిజెపి రెండింటి పట్ల భ్రమలు కోల్పోయిన ఒక వర్గం పాలక పక్షానికి ప్రత్యామ్నాయంగా కాకుండా రాజకీయ శూన్యం భర్తీ చేసేదిగా వామపక్షం వైపు చూస్తోంది. చాలామంది యువకులు, యువ ఓటర్లు, ముఖ్యంగా విద్యార్థులు, తొలిసారి ఓటు హక్కు పొందిన వారు వామపక్షాల వైపు మొగ్గుచూపుతున్నారు. వామపక్షం పాలనలో నిబద్ధతతో పని చేసిన పాలనా వ్యవస్థలను జ్ఞప్తి చేసుకుంటున్నారు. వామపక్షాలు గతంపై ఆధారపడకుండా, నిరుద్యోగం, ఆర్థిక అనిశ్చితి, సామాజిక ఆందోళనలను ఎదుర్కొంటున్న ఈ తరానికి తమ పాలన ఎలా ఉంటుందో వ్యక్తపరచి, నచ్చచెప్పడం, సందర్భోచితంగా మారడం అవసరం. 2026 ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రభంజనం వచ్చే అవకాశం లేనందున, సంప్రదింపులే కీలకం కాగలవు. సంఖ్యాపరంగా, సంస్థాగత కోణంలోనే కాక, పాలనాపరంగా టిఎంసి అధికారం వల్ల సంక్రమించిన ప్రయోజనాన్ని నిలుపుకుంటుంది. మమతా బెనర్జీ వ్యక్తిగత చరిష్మా, వ్యక్తిగతంగా ప్రజలతో మమేకమయ్యే స్వభావం, నాయకత్వం, సంక్షేమ పథకాలు ఆ పార్టీకి కొండంత బలం. బిజెపికి కేంద్రంలో జాతీయ స్థాయిలో అధికారం వల్ల ప్రయోజనం. ఎన్నికలను ఓ సైద్ధాంతిక పోరుగా మార్చే సామర్థ్యం, సమృద్ధిగా ఆర్థిక పరమైన వనరులు, మార్పు తీసుకు వస్తామని చేస్తున్న వాగ్దానం, ప్రజలను ఒప్పించే సామర్థ్యం అండగా నిలవవచ్చు. వామపక్షాలు, కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికల పరమైన వాదన కన్నా, నైతికపరమైన భరోసా కల్పించేందుకు సిద్ధమవుతున్నాయి. రాజకీయంగా తెరమరుగయ్యారని భావించే ఓటర్లకు, తక్షణ విజయం కోసం కాకపోయినా, ఆ రెండు పక్షాలకు వ్యతిరేకంగా ఓటు వేయాలనుకునే వారికి తగిన ప్రత్యామ్నాయంగా నిలిచే అవకాశం ఉంది. బెంగాల్ ఓటర్లు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. బెంగాల్ లో రాజకీయపరమైన ప్రశ్న ఏమిటంటే, ఎవరు ఎవరిని ఓడించగలరు అని కాదు. ఎవరు విశ్వసనీయమైన పాలన అందించగలరు అన్నదే. టిఎంసి ఓటర్లను గతంలో మాదిరిగానే ఆదరించమని అడుగుతోంది. బిజెపి తమను ప్రత్యామ్నాయంగా భావించి ఓటర్లు రిస్క్ తీసుకోవాలని కోరుతున్నాయి. ఇక వామపక్షాలు తమను కూడా మరో ప్రత్యామ్నాయంగా చూడాలని అడుగుతున్నాయి. ఈ ప్రతిపాదనలు ఏవీ విజయానికి హామీ ఇవ్వవు. సాధారణ రాజకీయాల విభిన్న దృక్పథాన్ని ప్రతిబింబిస్తాయి. పశ్చిమ బెంగాల్ ఈ ఎన్నికల్లో రెండు వ్యక్తిత్వాలలో దేనివైపు మొగ్గుచూపాలనే రాష్ట్రంగా కాక, సొంత రాజకీయ భవిష్యత్ కోసం చర్చిస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నది. ప్రజలలో చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఈ చర్చలు ఎలా ఉన్నాయంటే, 2026 తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయి. 15 ఏళ్లగా పాతుకుపోయిన సర్కార్‌ను కూల్చివేసి, కొత్త రాజకీయ వ్యవస్థను నిర్మిస్తే, వచ్చే ఐదేళ్లు ఆ క్రమం పరిణతి చెందుతుందా, మార్పు సాధ్యమవుతుందా, కొత్త దశ పోటీకి దారితీస్తుందా అనే గురించి కూడా కావచ్చు. కౌంట్ డౌన్ మొదలైంది. 2026లో ప్రజలు ఇచ్చే తీర్పు ఏ పార్టీకి అధికారాన్ని కట్టబెడుతుందని కాక, బెంగాల్ ఏ పాలనా దృక్పథాన్ని విశ్వసించేందుకు సిద్ధంగా ఉందో వెల్లడిస్తుంది.

## కవితకు ఓటు.. ఎవరికి చేటు...

వచ్చే ముప్పు అతి పెద్ద సవాల్‌గా మారే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెట్టడం ఖాయమయింది. తెలంగాణ ఉద్యమ కాలం నుండి తెలంగాణ జాగృతి ద్వారా సాంస్కృతిక సారథిగా కవితకు ప్రత్యేక గుర్తింపు ఉంది. బీఆర్ఎస్ పార్టీలో మహిళా గళంగా ఆమె కీలకంగా వ్యవహరించారు. కారణాలు ఏమైనా ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఆమె జాగృతి పేరుతో రాజకీయం చేస్తున్నారు. కానీ ఇంకా రాజకీయ పార్టీగా ప్రకటించలేదు. కొత్త ఏడాదిలో ఆమె సొంతంగా పార్టీని ప్రకటించి, మరింతగా క్షేత్రస్థాయిలో పర్యటించే అవకాశాలు ఉన్నాయి. అది బీఆర్ఎస్‌కు పరోక్షంగా పెనుగండంగా మారుతుంది. ఇది కేవలం రాజకీయ చీలిక మాత్రమే కాదు, కేసీఆర్ స్థాపించిన పార్టీకి నైతిక , సెంటిమెంట్ పరమైన దెబ్బగా పరిణమించే ప్రమాదం ఉందిరాజకీయాల్లో 1 లేదా 2 శాతం ఓట్ల వ్యత్యాసమే అధికార మార్పిడికి కారణమవుతుంది. గత ఎన్నికల గణాంకాలను పరిశీలిస్తే బీఆర్ఎస్ , కాంగ్రెస్ మధ్య ఓట్ల శాతం తేడా చాలా స్వల్పంగా ఉంది. కవిత కొత్త పార్టీ పెట్టి, రాష్ట్రవ్యాప్తంగా కనీసం *4 నుండి 5 శాతం ఓట్లను చీల్చగలిగితే, అది నేరుగా బీఆర్ఎస్ గెలిచే స్థానాలపై ప్రభావం చూపుతుంది. బీఆర్ఎస్ సంప్రదాయ ఓటు బ్యాంకులో మహిళలు, సాంస్కృతిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తారు. కవితా తన బలాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తే, ఆ ఓట్లు చీలిపోయి అల్టిమేట్‌గా కాంగ్రెస్ లేదా బీజేపీకి లబ్ధి చేకూరుతుంది. కవిత కొత్త పార్టీ దిశగా అడుగులు వేస్తే, బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు ఆమె వైపు చూసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఆమెకు ఉన్న పట్టు పార్టీకి నష్టం కలిగించవచ్చు. క్యాడర్ ఎవరి వైపు ఉండాలో తెలియక అయోమయానికి గురైతే, పార్టీ క్షేత్రస్థాయిలో బలహీనపడుతుంది. కేసీఆర్ ఇమేజ్‌ను నమ్ముకున్న కార్యకర్తలు, కుటుంబంలోనే చీలిక వస్తే మానసికంగా కుంగిపోయే ప్రమాదం ఉంది.కవితను తమ దారిలోకి తెచ్చుకోకపోతే లేదా ఆమెను పార్టీలో సముచిత స్థానంతో సంతృప్తి పరచకపోతే బీఆర్ఎస్ మనుగడకు పెద్ద సమస్యగా మారుతుంది. పార్టీకి విఘాతం కలగకుండా ఉండాలంటే కుటుంబ సమన్వయం కంటే కూడా రాజకీయ సమన్వయం అత్యవసరం. ఆమెను దూరం పెట్టడం వల్ల వచ్చే నష్టం కంటే, ఆమెతో కలిసి ప్రయాణించడం వల్ల కలిగే లాభాలను పార్టీ అధిష్టానం బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది. 2026లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను వాడుకుని పుంజుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్‌కు, ఈ అంతర్గత సంక్షోభం అడ్డంకిగా మారవచ్చు. కవితా ఫ్యాక్టర్ కేవలం ఓట్ల చీలికకే పరిమితం కాకుండా, పార్టీ భవిష్యత్తును నిర్ణయించే స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. కొత్త ఏడాదిలో కేసీఆర్ ఈ చిక్కుముడిని ఎలా విప్పుతారో వేచి చూడాల్సి ఉంది.

## తెలుగు రాష్ట్రాల జల వివాదాల పరిష్కారానికి కేంద్రం కమిటీ

కొనసాగుతున్న నేపథ్యంలో ట్రిబ్యునల్ గడువును మరో ఏడాది పెంచి 2026 జూలై 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ విధంగా జల వివాదాల పరిష్కారానికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు.

**ఏపెక్స్ కౌన్సిల్ నిర్ణయాలు**

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లోని చాప్టర్-9, సెక్షన్-84 ప్రకారం కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగానికి సంబంధించిన అంశాల పరిష్కారానికి ఏపెక్స్ కౌన్సిల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కౌన్సిల్‌లో కేంద్ర జల్ శక్తి మంత్రి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 2025 జూలై 16న న్యూఢిల్లీలో కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని జల వివాదాలపై చర్చించినట్లు తెలిపారు.

**సాంకేతిక కమిటీ ఏర్పాటు**

ఆ సమావేశంలో జల వివాదాలను సాంకేతిక కోణంలో అధ్యయనం చేయడానికి కేంద్రం, రెండు రాష్ట్రాల ప్రతినిధులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం రెండు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని సూచించగా, తెలంగాణ ప్రభుత్వం 2025 డిసెంబర్ 23న ప్రతినిధుల వివరాలను పంపిందన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జల్ శక్తి మంత్రిత్వ శాఖ కమిటీని అధికారికంగా నోటిఫై చేసినట్లు వెల్లడించారు. ఈ కమిటీకి సెంట్రల్ వాటర్ కమిషన్ చైర్మన్ అధ్యక్షుడిగా వ్యవహరించనున్నారు. తెలంగాణ నుంచి నీటివనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ శాఖ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక కార్యదర్శి, ఇంజినీర్ఇన్‌చీఫ్ సభ్యులుగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ నుంచి నీటివనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి, ఇరిగేషన్ శాఖ సలహాదారు, ఇంజినీర్ఇన్‌చీఫ్, చీఫ్ ఇంజినీర్ ప్రాతినిధ్యం వహిస్తారు. కేంద్ర సంస్థల నుంచి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చీఫ్ ఇంజినీర్, సెంట్రల్ వాటర్ కమిషన్ చీఫ్ ఇంజినీర్ సభ్యులుగా వ్యవహరించనున్నారు.

## అమెరికాకు ఎవరూ వెళ్లలేరు

ఆంక్షల జాబితాను భారీగా పెంచారు. 2025 జూన్‌లో 19 దేశాలపై ఉన్న ఆంక్షలను ఇప్పుడు 39కి విస్తరించారు. అక్రమ వలసలను అరికట్టడం, వీసా నిబంధనల ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. జనవరి 1, 2026 ఉదయం 12:01 గంటల నుండి ఈ నిబంధనలు అమల్లోకి వచ్చాయి.ఈ ఉత్తర్వులను ప్రభుత్వం రెండు భాగాలుగా విభజించింది. 19 దేశాలపై పూర్తి నిషేధం ఉండగా, మరో 20 దేశాలపై పాక్షిక నిషేధం అమలు చేస్తున్నారు. పూర్తి నిషేధం ఉన్న దేశాల పౌరులు ఎటువంటి వీసాలపై అమెరికాలో అడుగుపెట్టలేరు. పాక్షిక నిషేధం ఉన్న దేశాల పౌరులకు ఇమ్మిగ్రెంట్ వీసాలు, పర్యాటక (B1/B2), విద్యార్థి (F, M, J) వీసాల జారీని నిలిపివేశారు.

**పూర్తి నిషేధం (19 దేశాలు + పాలస్తీనా):**

ఆఫ్ఘనిస్థాన్, బుర్కినా ఫాసో, బర్మా (మయన్మార్), చాద్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఈక్వటోరియల్ గినియా, ఎరిట్రియా, హైతీ, ఇరాన్, లావోస్, లిబియా, మాలి, నైజర్, సోమాలియా, సౌత్ సూడాన్, సూడాన్, సిరియా, యెమెన్, సియెర్రా లియోన్ , పాలస్తీనా అథారిటీ జారీ చేసిన డాక్యుమెంట్లు ఉన్నవారు.

**పాక్షిక నిషేధం (20 దేశాలు):**

అంగోలా, ఆంటిగ్వా & బార్బుడా, బెనిన్, బురుండి, కోట్ డి ఐవరీ, క్యూబా, డొమినికా, గాబన్, గాంబియా, మలావి, మౌరిటానియా, నైజీరియా, సెనెగల్, టాంజానియా, టోగో, టోంగా, తుర్క్మెనిస్తాన్, వెనిజులా, జాంబియా, జింబాబ్వే.ఈ ఆంక్షలు కేవలం కొత్తగా వీసా పొందే వారికి మాత్రమే వర్తిస్తాయి. ఇప్పటికే చెల్లుబాటు అయ్యే వీసాలు కలిగి ఉన్నవారికి, గ్రీన్ కార్డ్ హోల్డర్లకు, ప్రస్తుతం అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తున్న వారికి ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఉంటుంది. అలాగే దౌత్యవేత్తలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, , అత్యవసర మానవతా కారణాలతో వచ్చే వారికి కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అనుమతి లభించే అవకాశం ఉంది. ఈ నిర్ణయం వల్ల ముఖ్యంగా ఆఫ్రికా , మధ్య ప్రాచ్య దేశాల నుండి వచ్చే లక్షలాది మంది ప్రయాణికులపై ప్రభావం పడనుంది. 2026లో అమెరికా వేదికగా జరగనున్న ప్రపంచ కప్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లకు క్వాలిఫై అయిన సెనెగల్, కోట్ డి ఐవరీ వంటి దేశాల అభిమానులకు కూడా ఇది ఇబ్బందిగా మారనుంది.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

- గుర్తింపు దొంగతనం
- సోషల్ మీడియా మోసాలు
- OTP మోసాలు
- KYC అప్‌డేట్ పేరుతో జరిగే మోసాలు
- నకిలీ కస్టమర్ కేర్ కాల్స్

**జయభేరి, మేడిపల్లి :**

సైబర్ క్రైమ్ అవగాహనలో భాగంగా ఆరు వారాల పాటు కొనసాగుతున్న "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రచారం దృష్ట్యా, ఈ వారం థీమ్‌పై మేరాలాగిన్ మేరారూల్" అనే సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం పిఎస్ మేడిపల్లి, రాచకొండ పరిధిలోని చెంగిచెర్ల, రాచకొండ కమిషనరేట్ లోని చెంగిచెర్ల బస్‌డిపోట్‌లో నిర్వహించబడింది, దీనికి సుమారు (120 మంది సభ్యులు) హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సులో మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ ఆర్. గోవింద రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పోలీస్ శాఖ పేర్కొంది. ముఖ్యంగా గుర్తింపు దొంగతనం, సోషల్ మీడియా మోసాలు, OTP మోసాలు, KYC అప్‌డేట్ పేరుతో జరిగే మోసాలు, నకిలీ కస్టమర్ కేర్ కాల్స్ ద్వారా జరిగే మోసాలు ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు.




**గుర్తింపు దొంగతనం:**
ఆధార్, పాన్, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్స్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేసి మోసాలకు పాల్పడుతున్నారు. అందువల్ల వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోరాదని సూచించారు.

**సోషల్ మీడియా మోసాలు:**
ఫేక్ అకౌంట్లు, లింకులు, లాటరీలు, నకిలీ ఉద్యోగాలు, పరిచయాల పేరుతో డబ్బులు అడగడం వంటి మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా, అనుమానాస్పద సందేశాలను నిర్లక్ష్యం చేయాలని సూచించారు.

**OTP మోసాలు:**
బ్యాంక్ లేదా ఇతర సంస్థల పేరుతో OTP అడిగి ఖాతాలను ఖాళీ చేస్తున్నారని హెచ్చరించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ OTPని ఇతరులకు చెప్పరాదని స్పష్టం చేశారు.

**KYC అప్‌డేట్ పేరుతో జరిగే మోసాలు:**
మీ KYC గడువు ముగిసిందని చెప్పి లింకులు పంపి వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. బ్యాంకులు లేదా ప్రభుత్వ సంస్థలు ఫోన్ ద్వారా లేదా లింకుల ద్వారా KYC వివరాలు అడగవని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు.

**నకిలీ కస్టమర్ కేర్ కాల్స్:**
టోల్ ఫ్రీ నంబర్ల పేరుతో కాల్స్ చేసి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు. అధికారిక వెబ్‌సైట్లలో ఉన్న నంబర్లను మాత్రమే సంప్రదించాలని సూచించారు.
ఈ రకమైన సైబర్ నేరాల నుంచి రక్షించుకోవడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, మెసేజులు, లింకులను వెంటనే నివారించాలని పోలీసులు సూచించారు. ఏవైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ : 1930 లేదా అధికారిక వెబ్‌సైట్ : www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.
సైబర్ నేరాలపై ప్రజల సహకారంతోనే సమర్థవంతంగా నియంత్రణ సాధ్యమని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండి ఇతరులను కూడా అప్రమత్తం చేయాలని పోలీసులు పిలుపునిచ్చారు.
ఈ అవగాహన సదస్సులో ఆర్. గోవింద రెడ్డి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఉదయ్ భాస్కర్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సైబర్ వారియర్, బిసి సిబ్బంది సమక్షంలో నిర్వహించబడింది.



# అరికేపూడి హయంలో ఆటకెక్కిన శిలాపలకాలు

- జవహర్ కాలనీలో 25 లక్షల నిధులతో నిర్మించిన శిలాపలకం శిథిలావస్థలో ఉంది
- కాలనీ వాసుల డబ్బుతో టెంట్, మైకు, పూల దండలు, శాల్వలు, కొబ్బరికాయలతో ఘనంగా ఏర్పాటు చేసిన శిలాపలకం
- 25 నెలలు పూర్తి కావస్తున్నా 25 ఇటుకలు కూడా పెట్టని దుస్థితి
- అరికేపూడికి అధికార వ్యామోహం తప్ప.. ప్రజా సమస్యల పరిష్కరం మీద దృష్టి లేదు...
- పనులు కానీ శిలాపలకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న వైనం... మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి

**జయభేరి, చందానగర్ :**



ఎమ్మెల్యే ఎన్నికలు అప్పుడు శిలాపలకాలు పెట్టారు. మళ్ళీ GHMC ఎన్నికల దృష్ట్యా మళ్ళీ ఇప్పుడు శిలపలకలు పెడుతున్నారు. చందానగర్ డివిజన్ జవహర్ కాలనీలో పార్క్ ప్రహరీ గోడ నిర్మాణానికి 25 లక్షల నిధుల పేరిట 25 నెలల క్రితం అంగరంగ వైభవంగా ఎమ్మెల్యేతో పాటు పెద్ద పెద్ద నాయకులు హాజరై కాలనీ వాసులచే టెంట్, మైకు, పూల దండలు, శాల్వలు, కొబ్బరి కాయలతో శిలపలకాం ఏర్పాటు చేయటం జరిగినది.25 నెలలు గడుస్తున్నా చెప్పులు అరిగెల కాలనీ వాసులు ఎమ్మెల్యే చుట్టూ తిరిగిన పనులు ప్రారంభం కాలేదు. మళ్ళీ ప్రజలను మభ్యపెట్టడానికి మళ్ళీ కొత్త శిలాపలకలు పెడుతున్నారు. ఇలాంటి కోట్లాది రూపాయల పనులు కానీ శిలాపలకలు శిథిలావస్థలో ఉన్నాయి. ప్రజల ఓట్ల కోసం పనులు కానీ శిలాపలకల గురించి ప్రజలు ఆలోచించి వాస్తవాలు గ్రహించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సలీం, చందర్ రావు, గౌస్, ప్రమోద్, అనంత రెడ్డి, సునీత, శభనా తదితరులు పాల్గొన్నారు.

# టీబీ హెల్త్ అవర్నెస్ కార్యక్రమం

- SBI జీవనం ప్రాజెక్టు ఆధ్వర్యంలో టీబీ ముక్త్ కార్యక్రమంలో భాగంగా క్యాంపు నిర్వహణ


**జయభేరి, నగర్ కర్నూల్ :**




గ్రామాలలో ప్రజలకు టీబీ పట్ల అవగాహన పెంచేందుకు దాని నిర్ధారణ కొరకు మొబైల్ ఎక్స్ రే మిషన్స్ తో SBI జీవనం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో టీబీ ముక్త్ కార్యక్రమం భాగంగా హెల్త్ క్యాంప్ ను పెంట్లవెల్లి మండల పరిధిలోని కొండూరు గ్రామంలో నేడు నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కేతూరి ధర్మతేజ మాజీ సర్పంచ్ నల్లబోతుల గోపాల్ లు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ క్యాంపు MLHP డాక్టర్ శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామంలో దాదాపు 150 మందికి పైగా ఈ క్యాంపులో పాల్గొన్నారు, వీరిలో 114 మందికి ఎక్స్ రే లు, 115 మందికి షుగర్ (RBS) బీపి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని మిగతా వారికీ జనరల్ చెకప్ లు నిర్వహించామని టీబీ ప్రోగ్రామ్ సూపర్ వైజర్ ముక్తార్, ANM పుష్పలతలు వెల్లడించారు. వ్యాధి నిర్ధారణ ఐన వారికి మందులతోపాటు ఉచితంగా న్యూట్రిషన్ కిట్లను అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కేతూరి ధర్మతేజ మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ లు మాట్లాడుతూ.. రోజు రోజుకు పెరిగిపోతున్న టీబి వ్యాధి పట్ల అప్రమత్తతతో గ్రామంలో మొబైల్ ఎక్స్ రే తో సహా ప్రజలకు అవగాహన కల్పించి చికిత్స అందించేందుకు కావలసిన పరీక్షలు నిర్వహించినందుకు ఎస్ బి ఐ జీవనం ప్రాజెక్టు సంస్థకు, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు, రాబోయే రోజుల్లో గ్రామంలో ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లు ప్రభాకర్, దివాకర్, సూఫీ కజీమ్, ఆశవర్కర్లు, ఎక్స్ రే టెక్నీషియన్లు, గ్రామ ఉపసర్పంచ్ రాముడు, వార్డు మెంబర్లు ఈశ్వరయ్య, దొబ్బలి వెంకటయ్య, నరేష్, సుధాకర్, సీనియర్ నాయకులు కూడెల్లి వెంకట్రాములు, రెడ్డి వెంకటేశ్వర్లు, సత్యం, మండ్ల కురుమయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నూతన్కల్ గ్రామంలో బండారు దత్తాత్రేయ పర్యటన

**జయభేరి, మేడ్చల్ :**



మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మేడ్చల్ మండలంలోని నూతన్కల్ గ్రామంలో పర్యటించారు. ఎల్లంపేట్ మునిసిపల్ పరిధిలోని గ్రామంలలో ఆర్ 1 జోన్ ను ఎత్తేసి మల్టీపుల్ జోన్ గా ఏర్పాటు చేయాలనీ రైతులు బండారు దత్తత్రేయ కు విజ్ఞప్తి చేశారు. ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు కు అనుకోని ఉన్న రైతుల భూములకు సర్వీస్ రోడ్డు ఫుట్ పాత్లను తొలగించి రోడ్డు పర్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని దత్తాత్రేయ కోరారు. సర్వీస్ రోడ్డులను కొన్ని చోట్ల రైల్వే గేట్ల కారణంగా అసంపూర్తిగా వదిలేయడంతో రైతులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వెంటనే వాటిని పూర్తి చేయాలనీ అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన రైతులకు రుణమాఫీ వాగ్దానాన్ని వంద శాతం చేయాలనీ డిమాండ్ చేసారు. మహానగరానికి కన్వెర్సేషన్ జోనులను కొత్తగా ఏర్పాటు చేయకపోవడం సరికాదన్నారు. హైదరాబాద్ మహా నగరంగా అభివృద్ధి చెందుతున్న క్రమములో కొత్త హెచ్ఎండీయే మాస్టర్ ప్లాన్ ను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేసారు.



# స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో 2 వాటర్ ఫిల్టర్లు

**జయభేరి, గుడిపల్లి :**

గుడిపల్లి మండల కేంద్రంలో ZPHS, MPPS పాఠశాలలో మంచినీటి సమస్య ఉందని MEO సముద్రాల శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కి తెలుపగ విద్యార్థులకు అధ్యాపక సిబ్బంది కి ఎలాంటి ఇబంధులు పడవద్దు అనీ ఆలోచనతో వెంటనే స్పందించి తన సొంత ఖర్చుతో 2 ప్యూరిఫయర్ ఫిల్టర్లు 40000 నలభై వేల రూపాయలు ఖర్చు తో ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆర్వపల్లి శ్రీనయ్య MEO శ్రీనివాస్ మాజీ వైస్ MPP ఆర్వపల్లి సరిత నర్సింహా MPO నవీన్ మాజీ సర్పంచ్ మోపూరి ఆంజనేయులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యర్ర యాదగిరి వార్డు మెంబర్స్ యర్ర వంశీ యర్ర మహేశ్వరీ రామలింగం కత్తుల రమేష్ బోడ నాగరాజు గణపురం రాధ యాదగిరి వట్టేపు శ్రీను వడ్లపల్లి శ్రావణి శ్రీనివాస్ రెడ్డి మరియు రాంరెడ్డి మల్గిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ZPHS MPPS అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో "రాణి లక్ష్మీ బాయి ఆత్మ రక్షా ప్రశిక్షణ్" కార్యక్రమం



**జయభేరి, కొండమల్లేపల్లి :**

కేజీబీవీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ సరళ సమక్షంలో "రాణి లక్ష్మీ బాయి ఆత్మ రక్షా ప్రశిక్షణ్" కార్యక్రమం ప్రారంభించిన కొండమల్లేపల్లి MEO నాగేశ్వర్, SI అజ్మీరా రమేష్ తధానంతరం MEO మాట్లాడుతూ నేటి సమాజంలో చదువుతో పాటు ఆత్మ రక్షణ ఎంతో ముఖ్యమని ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహిస్తుందని తెలిపారు. SI మాట్లాడుతూ.. బాలికలకు ఆత్మ రక్షణ వల్ల ఆత్మవిశ్వాసం, ధైర్యంగా ఉండటం, ప్రమాదకర పరిస్థితుల్లో భయపడకుండా నిలబడటం బాలికలకు, మహిళలకు ఉపయోగపడుతుందని గత సంవత్సరం కరాటే మాస్టర్ శ్రీను సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం SP ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అలాంటి మాస్టర్ మీకు దొరకడం, తనే నేర్పే విధానం ఎంతో సునయసంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే కోచ్ శ్రీనివాస్, స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.





# సమస్యల పరిష్కారమే లక్ష్యం


- నామినేషన్ దాఖలు చేసిన గుడికందుల రమేష్
- యువతకు అవకాశం.. వ్యాపారస్తులకు భరోసా

**జయభేరి, మందమర్రి :**

మందమర్రి పాత బస్టాండ్ వ్యాపారస్తుల అధ్యక్ష ఎన్నికల సందర్భంగా పాత బస్టాండ్‌లోని రాజేష్ టెంట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో అధ్యక్ష అభ్యర్థి గుడికందుల రమేష్ వ్యాపారస్తులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు పాత బస్టాండ్‌లోని జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం, పెద్ద ఎత్తున ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గుడికందుల రమేష్ మాట్లాడుతూ, వ్యాపారస్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే ప్రత్యేక మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. యువకులకు అవకాశం ఇస్తే మరింత ఉత్సాహంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తారని పేర్కొన్నారు. వ్యాపారస్తులకు సమస్యలు వచ్చినప్పుడు, కష్టకాలంలో పరిష్కారం చూపే వారు కొరతగా ఉన్నారని అన్నారు. భవిష్యత్తులో సీనియర్ వ్యాపారస్తుల సలహాలు, సూచనలతో ముందుకు సాగుతూ, ముఖ్యంగా యువ వ్యాపారస్తులకు మంచి అవకాశాలు కల్పించి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ ఇంచార్జ్ రాజేష్, ఈసీ సభ్యులు, పెద్ద సంఖ్యలో సీనియర్ వ్యాపారస్తులు, యువ వ్యాపారులు పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం

- ప్రజల్లోకి వేగంగా విస్తరిస్తున్న రాజ్యాధికార పార్టీ
- 100 రోజుల్లోనే బలమైన పునాది
- ఉమ్మడి మెదక్‌లో ప్రజల మద్దతు పెరుగుతోంది
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్



**జయభేరి, సిద్దిపేట :**

బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజల్లో వేగంగా ఆదరణ పొందుతూ బడుగు, బలహీన వర్గాల ఆశలకు ప్రతీకగా నిలుస్తోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ జ్యోతి పండాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పి.నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీ స్థాపించి కేవలం 100 రోజులు పూర్తైనప్పటికీ ఉమ్మడి మెదక్ జిల్లాలోనే సుమారు ఆరు మంది సర్పంచులు, పలువురు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గెలుపొందడం పార్టీపై ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇది ప్రజల్లో మార్పు కోరుకుంటున్న రాజకీయ చైతన్యాన్ని స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో, ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో అన్ని స్థానాల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపనున్నట్లు ప్రకటించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో నిజమైన ప్రాతినిధ్యం, అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే తీన్మార్ మల్లన్న లక్ష్యమని జ్యోతి పండాల్ తెలిపారు. సామాజిక వర్గాలకు రాజ్యాధికారం సాధించాలన్న ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇచ్చి అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శాదుల్ల, యువజన విభాగం అధ్యక్షులు జలగ అశోక్, ఆకుల అనిల్, మరికంటి శ్రీనివాస్, అజీజ్ పాషా, మల్కి సంపత్ కుమార్, పరశురాం, మహిళా అధ్యక్షురాలు శ్వేత, రేణుకతో పాటు రాజు, పోచయ్య, రాములు, కిషన్, వెంకటేష్, సురేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 02 :**

గొర్ల కాపర్లు గొర్రెలకు ,మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గొర్ల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 600 గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు .ఈ మందుల వల్ల గొర్రెలలో మేకలలో అంతర్పరాన్న జీవులు నశించి అధిక బరువు, వ్యాధి నిరోధక శక్తి ,పునరుత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాల నరసింహ, వార్డు సభ్యులు పోగుల శ్రీను, పశువైద్య సిబ్బంది రాఘవేంద్ర, శంషాద్దీన్, పెండెం ప్రవీణ్, బాలేష్, గొర్రెల పెంపకం దారులు కృష్ణ, గట్టయ్య, సత్తయ్య, ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ పోటీలలో విద్యార్థి ఎంపిక

**జయభేరి, కోరుట్ల:**

కేఎల్ యూనివర్సిటీ, విజయవాడ నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 202526 లో భాగంగా జనవరి 3 , 2026 నుండి గుంటూరులో నిర్వహించబడే బ్యాడ్మింటన్ (మెన్) పోటీలలో పాల్గొనడానికి కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ టీంలో ఆడడానికి కోరుట్ల రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో బి.బి.ఏ మొదటి సంవత్సరం చదువుతున్న మహమ్మద్ అబ్దుల్ ముస్తాకిం ఎంపికయ్యాడు.ఈ సంధర్భంగా ముస్తాకింను కళాశాల ,కరస్పాండెంట్ యాద రామకృష్ణ, ప్రిన్సిపల్ ప్రవీణ్ తోపాటు అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.




## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో క్యాలెండర్ ఆవిష్కరణ

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో క్యాలెండర్ ను ఆవిష్కరించిన కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి విద్యార్థులచే క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ అష్టోత్తర సహిత విష్ణు సహస్రనామ యజ్ఞం

జయభేరి, దేవరకొండ :

ప్రతి పౌర్ణమి రోజు జరిగే గీతా పారాయణం ఈ పూర్ణిమ నేడు నందీశ్వర నగర్ శివాలయం గీతా మందిరంలో జరుగును, ఉదయం 9 గంటలకు భగవద్గీత 18 అధ్యాయములు, పారాయణము లక్ష్మీ అష్టోత్తర సహిత, విష్ణు సహస్రనామ యజ్ఞము నిర్వహించబడును, మధ్యాహ్నం 1:00 కు హారతి తీర్థప్రసాద వితరణ, భక్తులకు మహా ప్రసాదం కలదు (అన్న వితరణ )అన్న వితరణ దాతలు: విష్ణు షాపింగ్ మాల్ యాజమాన్యం సాగర్ రోడ్డు కొండమల్లేపల్లి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ భగవానుని అనుగ్రహం పొందాలని మీయొక్క కోరికలు నెరవేర్చుకోవాలని కోరుచున్నాము ఆహ్వానించువారు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం గీతా మందిరము ఆలయ కమిటీ నందీశ్వర్ నగర్ దేవరకొండ.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన సర్పంచ్



జయభేరి, తుర్కపల్లి, జనవరి 02 :

తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామానికి చెందిన పోతరాజు బిక్షపతికి మంజూరైన 22వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గ్రామ సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సహాయం ఆపదలో ఉన్న వారికి ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోదాసు కృష్ణ, డొంకెన ప్రవీణ్ ,పల్లపు అంజయ్య, పల్లపు కిష్టయ్య, శివరాత్రి అంజయ్య, పల్లపు అశోక్, దేవరాజు సంపత్ రాజు, పోతరాజు మహేష్, పోతరాజు గణేష్, డెంకెన ప్రభాకర్, పల్లపు మైసయ్య, డొంకన శ్రీహరి, పోతరాజు భాగ్యమ్మ, పోతరాజు రాజమణి పాల్గొన్నారు.

## గంధమల్లలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం




జయభేరి, తుర్కపల్లి, జనవరి 02 :

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో సర్పంచ్ బొత్త రాములు ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించి అనంతరం గ్రామంలో శ్రమ దాన కార్యక్రమాన్ని నిర్వహించారు .గ్రామంలోని వార్డులన్నీ తిరిగి నీటి సమస్య, మురికి కాలువల సమస్య, రోడ్డు వ్యవస్థ, లైటింగ్ సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, వార్డు సభ్యులు గడిపె నర్సింహులు, సాగర్ల ఎల్లేశం, ఉప్పరి శ్రీకాంత్ ,జింకల అలివేలు, కలకుంట్ల రజిత, జక్కుల ఉమా, జెల్లా గణేష్, మాడిశెట్టి శిరీష, రమణ బోయిన చందు, పంచాయతీ కార్యదర్శి తొలిచుక్క నవీన్, అంగన్వాడి టీచర్లు ఏలగల మాధురి, జూపల్లి సరిత, ఆశా వర్కర్లు బాగమల సంతోష, బర్ల కనకమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ఘట్కేసర్ మండల మాజీ అధ్యక్షులు కర్రె రాజేష్, ముత్యాలు యాదవ్, ఘట్కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

జయభేరి, మేడిపల్లి



# కొండపైన షాపులను రద్దు చేయండి

- ఆలయంలో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి : బీజేపీ నేతలు

జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 02:

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కొలువైన యాదగిరి కొండపైన షాపులు రద్దు చేయాలని... అయితే అందులోని నిరుపేదలను గుర్తించి వారికి కేటాయించగా మిగిలిన వాటిని దేవస్థానం అభివృద్ధి కోసం తమ భూములు, ప్లాట్లు, ఇల్లు కోల్పోయిన బాధితులకు, స్థానికులతో పాటు నిరుద్యోగులకు కేటాయించాలని బిజెపి పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం పేరుతో ఎన్నో ఏండ్లుగా వ్యాపారాలు కొనసాగిస్తూ,కేవలం కొద్ది మంది చేతికే పరిమితమై, మిగతా నిరుద్యోగులకు ఉపాధి దొరకకుండా పోతుందన్నారు.




కేవలం పదివేలు రూపాయలకు జీతానికి నిరుద్యోగ యువకులు ప్రతి రోజు హైదరాబాద్ వెళ్లి వస్తున్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధిలో భాగంగా ఎంతోమంది ఇండ్లు,ప్లాట్లు, భూములు కోల్పోయినారు వీరికి సరైన న్యాయం జరగకపోగా అన్యాయం జరిగింది. అయితే వర్తక సంఘంలోని ఉన్నటువంటి వ్యాపారులు ఎన్నో ఏండ్లుగా టెండర్ వేయకుండా వ్యాపారాన్ని కొనసాగిస్తూ వచ్చినారు. ఈ షాపులను రద్దు చేస్తూ దాంట్లో ఉన్నటువంటి నిజమైన నిరుపేదలకు న్యాయం జరిగేలా..అలాగే కొత్తవారికి అవకాశం కల్పించాలని,అలాగే స్థానిక నిరుద్యోగులకు షాపులు కేటాయిస్తూ, భూములు,ఇండ్లు,షాపులు కోల్పోయిన వారికి కూడా కొంత శాతం కేటాయించేలాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, బిజేపి నేతలు గుంటుపల్లి సత్యం, మందోజు నరేష్, జిల్లా భానుచందర్, దొమ్మాట ప్రభాకర్, సురేష్, తాళ్ల భాస్కర్ రెడ్డి, రంగ సత్యం, భువనగిరి శ్యాంసుందర్, బందారం మల్లేష్ గౌడ్, నంగునూరు బాలరాజు, రాజిరెడ్డి, బోద బుచ్చిబాబు, అజయ్, ప్రశాంత్, వంశీ, విజయ్, లక్ష్మణ్, నవీన్, ఆకుల దేవేందర్, సాయి, వంగ శ్రీకాంత్, బొజ్జ శివ, నిఖిల్, శివ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ లో చేరిన సింగరేణి కార్మిక నాయకులు

జయభేరి, భూపాలపల్లి :

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఈ రోజు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, TBGKS అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి సమక్షంలో HMS, Intuc సంఘాల నాయకులు BRS పార్టీ అనుబంధం సంఘం TBGKS లో చేరారు. సింగరేణి కార్మిక సంఘాల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్, హెచ్ఎంఎస్ ఫిట్ సెక్రెటరీ అనిల్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రెటరీ సాంబయ్యతో పాటు మొత్తం 30 మంది హెచ్ఎంఎస్, ఐఎన్‌టీయూసీ నాయకులు టిబీజీకేఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సింగరేణిలో వెంటనే యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపితేనే కార్మికుల సమస్యలకు నిజమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కార్మికుల హక్కులను కాపాడడంలో టిబీజీకేఎస్ ముందుంటుందని స్పష్టం చేశారు. కార్మికుల నమ్మకాన్ని పొందిన సంఘమే రాబోయే రోజుల్లో బలంగా నిలుస్తుందని అన్నారు. సింగరేణిలో యూనియన్ ఎన్నికలు ఆలస్యం కావడం వల్ల కార్మికుల్లో అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాతబస్తిలో దేశవాళీ తుపాకీ స్వాధీనం

జయభేరి, హైదరాబాద్ చ

హైదరాబాద్ సీసీఎస్ స్పెషల్ క్రైమ్ టీమ్, హుస్సైనిఆలం పోలీసులు సంయుక్తంగా ఓ యువకుడ్ని అరెస్ట్ చేసి ఓ కంట్రీ మేడ్ పిస్టల్ స్వాధీనం చేసుకొని రిమైండ్ కి తరలించారు. విశ్వసనీయ సమాచారం మేరకు డిసెంబర్ 31న హుస్సైనిఆలం పరిధిలో కంట్రీ మేడ్ పిస్టల్ను కలిగి ఉన్న అమ్జద్ ఖాన్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఖిల్వత్కు చెందిన అమ్జద్ ఖాన్, సౌదీ నుంచి తిరిగి వచ్చి చార్మినార్లో వ్యాపారం చేస్తున్నాడు. పది నెలల క్రితం మధ్య ప్రదేశ్కు చెందిన అవినాష్ అలియాస్ కళ్ళు, అమిత్ అనే వ్యక్తుల ద్వారా 80 వేల రూపాయలకు 0.7 ఎంఎం పిస్టల్ను కొనుగోలు చేసినట్టు విచారణలో వెల్లడైంది. నిందితుడి వద్ద నుంచి దేశీయ పిస్టల్తో పాటు ఒక వన్ప్లస్ మొబైల్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. నిందితుడిని హుసైని ఆలం పోలీసులకు అప్పగించారు

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో నెరవేరిన కళ

జయభేరి, తుర్కపల్లి, జనవరి 02 :

బస్సు సౌకర్యాన్ని గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ సమితి మెంబర్ గోగుల సరిత అన్నారు. తుర్కపల్లి మండలంలోని చిన్న లక్ష్మాపూర్ లో శుక్రవారం సికింద్రాబాద్ నుండి తుర్కపల్లి బస్సును ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ కు అత్యంత దగ్గరలో ఉన్న చిన్న లక్ష్మపూర్ గ్రామానికి లింక్ రోడ్ల సౌకర్యం లేక బస్సులు రాకపోవడంతో విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవతో బీటీ రోడ్డుకు ప్రయాణం సులభంగా మారింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, గ్రామ యువ నాయకులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో బస్సును ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు గోగుల సరితను శాలువతో సన్మానించారు. మల్కాపూర్ నుండి చిన్న లక్ష్మాపూర్ వరకు బీటి లింక్ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, గ్రామ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాదాపూర్ నుండి చిన్న లక్ష్మాపూర్ వరకు బీటీ రోడ్డు మొత్తం పూర్తిగా గుంతల మయం కావడంతో ప్రయాణికులు ప్రాణం అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సివచ్చేది గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి సొంత నిధులతో బీటీ రోడ్డుకు మరమ్మత్తులు చేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు గ్రామస్తులు సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పార్వతి చిన్నానాయక్, వార్డు మెంబర్లు బొల్లు నరసింహులు, మహేష్, రామావత్ నరేష్ , ఓర్సు రాములు, సరితా రమేష్, మోత్కుపల్లి రాజు, గ్రామస్తులు గోపనబోయిన మల్లేష్, శ్రీశైలం, అంకిరెడ్డి కుమార్, రమేష్, ఆగభూషి, భూపాల్ రెడ్డి ,మేడిపల్లి జంగయ్య, రాజు, నరసింహులు, బాల్ రెడ్డి, మోత్కుపల్లి రవి, నరేష్‌నాయక్, బాలేష్, నరిగె గణేష్, సిద్ధం ఉపేందర్, బోళ్ల మురళి, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# సాధన ఫెస్ట్ ఆఫ్ క్రియేటివిటీ 2026 గోడపత్రాలు విడుదల

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మునగల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ వారి ఆధ్వర్యంలో కళాశాలలో జనవరి 8వ తేదీన నిర్వహించే సాధన ఫెస్ట్ ఆఫ్ క్రియేటివిటీ 2026 గోడపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ కళాశాల అభ్యున్నతికి లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ వారు ఎంతగానో సహకరిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ వనం శ్రీనివాస్, ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి, సెక్రటరీ లయన్ లకుమారపు మల్లయ్య, జిల్లా చైర్ పర్సన్ & అలుమ్ని ప్రెసిడెంట్ ఎం.జె.ఎఫ్ లయన్ గాజుల రాజేష్, సిపిడిసి సెక్రటరీ& జిల్లా చైర్ పర్సన్ లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఎంజెఎఫ్ లయన్ డాక్టర్ పి.జె శాంసన్, మిత్ర క్లబ్ సెక్రటరీ మాకం చంద్రమౌళి, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, సి.ఓ.ఈ లింగారెడ్డి తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి చరిత్రలో చరిత్ర హీనుడిగా మిగిలిపోతావు మాజీ ఎమ్మెల్యే గండ్ర

- యాక్సిడెంటల్ గా వచ్చిన పదవిని ప్రజల సంక్షేమం కొరకు ఉపయోగించు
- కృష్ణా నీటి కేటాయింపు విషయంలో అన్యాయం జరిగితే ప్రజా ఉద్యమం చేపడతాం

జయభేరి, భూపాలపల్లి :

భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. అన్ని ప్రధాన దిన పత్రికలలో వచ్చినటువంటి అంశం కృష్ణ వాటర్ యొక్క కేటాయింపుల పైన కృష్ణా నదిపై కట్టేటువంటి ప్రాజెక్టుల పైన ఈ రాష్ట్ర ప్రభుత్వం అలసత్వాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు మేలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చేస్తున్నటువంటి చర్యలను దృష్టిలో పెట్టుకొని మొన్న తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్రాన్ని తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు ఈ అంశం మీద ప్రజా ఉద్యమాన్ని చేపడతాం అని ముఖ్యంగా నల్లగొండ, మహబూబ్నగర్ రంగారెడ్డి లాంటి జిల్లాలకు జరుగుతున్నటువంటి అన్యాయాలను దృష్టిలో పెట్టుకొని భారత రాష్ట్ర సమితి తరపున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపడతామని చెప్పిన సందర్భంలో, మేమే చర్చ పెడతాం కేసిఆర్ గారు వచ్చి చర్చలో పాల్గొంటే బాగుంటది. ఆయన సూచనలు, సలహాలు మాకు బాగుంటాయని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి నిన్న ఒకపక్క అసెంబ్లీ ఈరోజు ప్రారంభమైతున్నప్పటికీ నిన్న అసెంబ్లీలో మాట్లాడాల్సిన అంశాలను ఒక్క పవర్ పాయింట్ ప్రాజెక్టు పెట్టి వారు మాట్లాడినటువంటి తీరు కేసీఆర్, హరీష్ ను ఉరి తీసిన తప్పులేదని చెప్పడమేదైతుందో ఈరోజు రాష్ట్రంలో ప్రభుత్వానికి నేరుగా కేసీఆర్ ని ఎదుర్కొనేటువంటి ధైర్యం లేక ఇలాంటి భాష మాట్లాడతవా, అనేక సందర్భాల్లో కేసీఆర్ గారి యొక్క గౌరవానికి భంగం వాటిల్లకుండా మేము మీ మాటలను భరిస్తున్నామని చెప్పినటువంటి దానికి నిన్న మరి రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషకు మరి మీరే ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత ఒక ప్రణాళికబద్ధంగా ఈ రాష్ట్రంలో ఉండేటువంటి నిరుపయోగంగా సముద్రంలో కలిసి పోతున్నటువంటి గోదావరి, కృష్ణా జలాలను వాడుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకునేటువంటి సందర్భం, ఈరోజు కృష్ణా నది పరివాహక ప్రాంతంలో పెండింగ్ ప్రాజెక్టులను కూడా పూర్తి చేసి నిత్యం కరువులతో ఉండేటువంటి వలస జిల్లాగా పేరు పెట్టినటువంటి మహబూబ్నగర్ జిల్లాకు మేలు చేయాలనే సంకల్పంతో పనిచేస్తే, ఇప్పటికి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయింది ఒక పని చేయకపోగా మరి కాలయాపన చేస్తూ, కేసీఆర్ గారు చేపట్టినటువంటి ప్రాజెక్టులు మరియు సమర్థవంతంగా నడిపించడంలో వైఫల్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పైన ఒక పిల్లర్ కుంగిపోతే ఇప్పటివరకు కనీసం మోటర్ ఆన్ చేయకుండా నీళ్లను తీసుకెళ్లకుండా, ఈ ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహిస్తున్నటువంటి విషయాలను ఇవన్నీ భారత రాష్ట్ర సమితి ప్రధాన ప్రతిపక్ష పార్టీగా చూస్తూ ఊరుకోలేక మరి ప్రజా ఉద్యమాన్ని చేపడతామంటే దానికి సమాధానం చెప్పకపోగ దొంగ మాటలు మాట్లాడుతూ, భాష మారుస్తూ తొండలు జొరకొడతా, ఉరితీయాలనే మాటలు మాట్లాడటం ఒక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగా సబబు కాదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కృష్ణానది పైన మరి కృష్ణ వాటర్ లో ఉండేటువంటి నీటి కేటాయింపుల విషయంలో సరైనట్టువంటి సమాధానం లేదు కాబట్టి ఇలాంటి విషయాలు మాట్లాడుతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ సమాజం ఇప్పుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి లాంటి ముఖ్యమంత్రి అయినందుకు ప్రజలు సిగ్గు పడుతున్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి భాష మార్చుకో అనుకోకుండా ముఖ్యమంత్రి పదవి వచ్చింది ఇలాంటి అనుభవం ఉండేటటువంటి నాయకుని పట్ల ఇలాంటి భాష మాత్రమే తప్పకుండా చరిత్రలో చరిత్ర హీనుడిగా మిగిలిపోతావు తప్ప చరిత్ర తెలంగాణ రైతాంగానికి ముఖ్యంగా మరి వరంగల్ అదేవిధంగా ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్, హైదరాబాదు,రంగారెడ్డి లాంటి జిల్లాల రైతులకు ప్రాజెక్టును సరిగా వాడుకుని న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



## కూల్‌గా ఉండే రాంచరణ్‌కే కోపం తెప్పించిన స్టార్ డైరెక్టర్!

ప్రపంచ సినిమా వేదికపై తెలుగు జెండాను ఎగురవేసిన ఆ దర్శకుడు అంటే అందరికీ ఎంతో గౌరవం. ఆయన సినిమాలో ఒక్క ఫ్రేమ్‌లో కనిపించినా చాలు అని స్టార్ హీరోలు సైతం ఎదురు చూస్తుంటారు. కానీ, అదే దర్శకుడిపై ఒకానొక సమయంలో ఆ స్టార్ హీరోకు విపరీతమైన కోపం వచ్చిందట. ఏకంగా పీకల దాకా విసుగు వచ్చి, ఇక నా వల్ల కాదు అనే స్థాయికి వెళ్ళిపోయారట మెగా పవర్ స్టార్ రాంచరణ్. ఆస్కార్‌ను ముద్దాడిన ఆ సినిమా సెట్స్‌లో అసలేం జరిగింది? ఆ దర్శకుడు చేసిన పనేంటి? అనే విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళిని అందరూ ముద్దుగా ‘జక్కన్న’ అని పిలుచుకుంటారు. ఎందుకంటే ఆయన ఒక శిల్పిలా ప్రతి సన్నివేశాన్ని చెక్కుతారు. తనకు కావాల్సిన అవుట్‌పుట్ వచ్చే వరకు నటీనటులను అస్సలు వదలరు. ఈ క్రమంలోనే ‘RRR’ షూటింగ్ సమయంలో రాం చరణ్‌కు రాజమౌళి మీద చాలా కోపం వచ్చిందట. షూటింగ్ మొదలైన కొత్తలో కాకుండా, దాదాపు రెండు మూడేళ్ల పాటు సాగిన ఆ ప్రయాణంలో ఒకానొక దశలో చరణ్ చాలా అసహనానికి గురయ్యారట. ఒక కీలకమైన యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నప్పుడు రాజమౌళి పర్ఫెక్షన్ కోసం చరణ్‌తో పదే పదే రీటేకులు చేయించారట. ఎండలో, దుమ్ములో గంటల తరబడి కష్టపడుతున్నా రాజమౌళి మాత్రం “ఇంకొకసారి.. వన్ మోర్” అంటూనే ఉండటంతో చరణ్‌కు చిరాకు వచ్చిందట. ఒకానొక టైమ్‌లో తన కోపాన్ని ఆపుకోలేక రాజమౌళి వైపు సీరియస్‌గా చూశారట. అప్పట్లో ఈ విషయం యూనిట్ సభ్యుల మధ్య కూడా పెద్ద చర్చగా మారింది. అయితే రాజమౌళి మాత్రం ఏమీ తెలియనట్టు నవ్వుతూ తన పని తాను చేసుకుపోయేవారట. కేవలం రాం చరణ్ మాత్రమే కాదు, ఎన్టీఆర్ కూడా రాజమౌళి పెట్టే టార్చర్ గురించి చాలా ఇంటర్వ్యూలలో సరదాగా చెప్పారు. రాజమౌళికి కోపం వస్తే చేతిలో ఉన్న మైక్ విసిరికొడతారని, ఆ సమయంలో ఆయన దగ్గరకు వెళ్లాలంటేనే భయమని చరణ్ ఒకసారి గుర్తుచేసుకున్నారు. కానీ, ఆ కోపం.. ఆ పర్ఫెక్షన్ వల్లే ‘నాటు నాటు’ వంటి పాటలు, అల్లూరి సీతారామరాజు వంటి పవర్‌ఫుల్ పాత్రలు సాధ్యమయ్యాయని చరణ్ గర్వంగా చెబుతుంటారు. మగధీర సినిమాతో మొదలైన వీరిద్దరి బాండింగ్ ఆర్ఆర్ఆర్‌తో మరింత బలపడింది. రాజమౌళికి చరణ్ ఎంత క్లోజ్ అంటే, ఏ చిన్న ఇబ్బంది వచ్చినా నేరుగా వెళ్ళి అడిగేంత చొరవ ఉంది. అందుకే ఆ కోపం కూడా కేవలం ఆ క్షణానికి మాత్రమే పరిమితమని, అది సినిమాపై ఉన్న ప్రేమ వల్లే వచ్చిందని ఇద్దరూ అంగీకరిస్తారు.

## ‘కల్కి 2’ షూటింగ్‌కు సిద్ధం



‘కల్కి 2898ఏడీ’ చిత్రాన్ని ఓ విధంగా భారతీయ వెండితెర సంచలనం అని చెప్పాలి. ఎందుకంటే.. ఫ్రాంచైజీల్లో తొలిభాగం వెయ్యికోట్ల పైచిలుకు వసూళ్లను రాబట్టడం ‘కల్కి 2898ఏడీ’ విషయంలోనే జరిగింది. ప్రస్తుతం రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే.. ప్రభాస్ ‘స్పిరిట్’ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. అది పూర్తయితే తప్ప ఆయన తర్వాత సినిమా గురించి ఆలోచించే పరిస్థితి లేదు. అందుకే.. ‘కల్కి’ బృందం షెడ్యూల్స్‌లో మార్పులు చేశారని వినికిడి. కథానుగుణంగా ఈ రెండో భాగంలో కమల్‌హాసన్ పాత్ర చాలా కీలకం. ఆయన పోషించే సుప్రీం యాస్కిన్ పాత్రకి సంబంధించిన సీన్స్ సెకండ్ పార్ట్‌లో ఎక్కువగా ఉంటాయట. అందుకే దర్శకుడు నాగ్‌అశ్విన్ ‘కల్కి 2’ షూటింగ్‌ను కమల్‌హాసన్ పాత్రతో మొదలుపెట్టబోతున్నారట. దీనికోసం కమల్‌హాసన్ నుంచి బల్క్ డేట్స్ కూడా తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. త్వరలోనే ఈ సినిమా సెట్స్‌కి వెళ్తుందని తెలిసింది. ఇందులో సుప్రీం యాస్కిన్‌గా కమల్ విశ్వరూపం చూస్తారని చిత్రబృందం చెబుతున్నది. ప్రభాస్ మినహా, మిగతా వారందరితో కమల్ కాంబినేషన్ సీన్స్ తీస్తారట. ఆల్రెడీ సీజీ వర్క్ మొదలైందట. షెడ్యూల్ ప్రకారం సినిమా టాకీ పూర్తయితే.. 2027 చివర్లో విడుదల ఉంటుందని సమాచారం.





దాదాపు రెండు దశాబ్దాలుగా సినీరంగంలో చక్రం తిప్పుతున్న హీరోయిన్ త్రిష. తెలుగు, తమిళంలో ఎన్నో హిట్ చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు.. ఇప్పటికీ వరుస సినిమాలతో అలరిస్తుంది. తాజాగా 44 ఏళ్ల వయసులో తన అందానికి సీక్రెట్స్ రివీల్ చేసింది. ఇంతకీ త్రిష ఏం చెప్పిందో తెలుసుకుందామా. పొన్నియన్ సెల్వన్ సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్ లో అందరి దృష్టిని ఆకర్షించింది త్రిష. దీంతో ఆమెకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం చిరుతో కలిసి విశ్వంభర చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలోనూ వరుస సినిమాలు చేస్తూ కుర్ర బ్యూటీలకు పోటీనిస్తుంది. త్రిష తన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి సైక్లింగ్, స్విమ్మింగ్, యోగ సాధన చేస్తుంది. ప్రతి రోజూ మిస్ కాకుండా ఈ పనులన్నింటిని చేస్తుంది. యోగా తన అందానికి ప్రధాన కారణం అంటుంది త్రిష. ఉదయం నిద్రలేవగానే ఎప్పుడూ వేడి నీటిని తీసుకుంటుంది. సాయంత్రం దానిమ్మ రసం తాగుతుంది. త్రిష భోజనం తర్వాత తాజా నారింజ రసం తాగుతుంది. ఇవి ఆమె చర్మాన్ని తేమగా ఉంచుతుంది. త్రిష ఎప్పుడూ ఉప్పు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తినదు. షూటింగ్ కోసం తీసుకునే ఆహారంతో సహా బయటి ఆహారాన్ని కూడా తినదు. త్రిష ఎక్కువగా నూనె లేకుండా ఆమ్లెట్లు, పరాటాలు తింటుంది. అల్పాహారంగా పండ్లు, జ్యూస్‌లు తీసుకుంటుంది. అలాగే వర్కవుట్స్ చేయడం.. నిత్యం తాజా కూరగాయలు, పండ్లు తీసుకుంటుంది. ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉంటుంది.





ప్రస్తుతం బుల్లితెర ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. కానీ ఇటీవల సినీరంగంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని బయటపెట్టింది. తాజాగా తాను అనుభవిస్తున్న ఓ వ్యాధి గురించి అసలు విషయాన్ని రివీల్ చేసింది. ఆమె ప్రముఖ క్రికెటర్ సోదరి. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంటుంది. ఇటీవలి ఇంటర్వ్యూలో, తన జీవితంలో ఇప్పటివరకు సంబంధాల కారణంగా తాను ఎంత బాధను భరించాల్సి వచ్చిందో కూడా చెప్పింది. ఆమె పేరు మాల్తీ చాహర్. క్రికెటర్ దీపక్ చాహర్ సోదరి. తాను 7వ తరగతిలో ఉన్నప్పుడు తీవ్ర అనారోగ్యానికి గురయ్యానని తెలిపింది. ఆ సమయంలో తనకు ‘అడెనోమైయోసిస్’ అనే వ్యాధి వచ్చినట్లు తెలిపింది. ఈ వ్యాధి రుతుక్రమానికి సంబంధించినదని.. దానికి చికిత్స లేదని తెలిపింది.

ఈ వ్యాధి వల్ల తాను ప్రతి నెల రుతుక్రమం సమయంలో ఎంతో నొప్పితో బాధపడుతున్నానని.. అందుకు ప్రతిసారి తాను ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుందని తెలిపింది. అది సాధారణ నొప్పి కాదని.. తన జీవితాన్ని ప్రభావితం చేస్తుందని.. ఈ వ్యాధి వల్ల గర్భాశయం లోపలి భాగంలో ఎండోమెట్రియల్ కణాలు కండరాలలో పొందుపరచబడి ఉంటాయని.. దీంతో గర్భాశయం వాపు వస్తుందని తెలిపింది. అందుకే రుతుస్రావం సమయంలో తాను ఎంతో నొప్పితో బాధపడుతుంటానని తెలిపింది. ప్రస్తుతం ఈ నొప్పి కారణంగా తాను ప్రతిసారి ఎంతో బాధపడుతుంటానని.. నిరంతరం ఆసుపత్రికి వెళ్తుంటానని చెప్పుకొచ్చింది. చిన్నప్పుడు తన తల్లిదండ్రులు రోజూ గొడవ పడేవారని.. తన సోదరుడు క్రికెట్ శిక్షణ కోసం ఇంటికి దూరంగా ఉండడంతో ఆ గొడవలు అతడిని అంతగా ప్రభావితం చేయలేదని చెప్పుకొచ్చింది. కానీ తాను ఇంట్లో ఉండటం వల్ల ఈ విషయాలు తనను ఎక్కువగా ప్రభావితం చేశాయని తెలిపింది.

## బడ్జెట్, కంటెంట్‌లో టాలీవుడ్‌కు పోటీగా సినిమాలు? సక్సెస్, కలెక్షన్స్ మాటేంటి?







ఒకప్పుడు చిన్న ఇండస్ట్రీగా, కేవలం కంటెంట్ నమ్ముకుని సినిమాలు తీసే పరిశ్రమగా గుర్తింపు పొందింది. కానీ ఇప్పుడు సీన్ మారింది. కేవలం కథలే కాదు, కలెక్షన్లలో కూడా ఆ ఇండస్ట్రీ బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టిస్తోంది. 2024లోనే అద్భుతమైన విజయాలు అందుకున్న ఆ పరిశ్రమ, 2025లో మాత్రం అంతకు మించి అనేలా రికార్డులను తిరగరాస్తోంది. ట్రేడ్ వర్గాలను సైతం విస్మయానికి గురిచేస్తూ, సరికొత్త చరిత్రను లిఖిస్తున్న ఆ ఇండస్ట్రీ మరేదో కాదు.. మాలీవుడ్.

మలయాళ చిత్ర పరిశ్రమకు 2025 ఒక గోల్డెన్ ఇయర్ అని చెప్పవచ్చు. 2025 విడుదలైన సినిమాలు కేరళ సరిహద్దులు దాటి ప్రపంచ వ్యాప్తంగా వసూళ్ల వర్షం కురిపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మునుపెన్నడూ చూడని స్థాయికి చేరుకుంది. కేవలం చిన్న బడ్జెట్ సినిమాలే కాదు, భారీ బడ్జెట్ సినిమాలు కూడా ఇక్కడ బ్లాక్ బస్టర్ హిట్లుగా నిలుస్తున్నాయి. ఇది మలయాళ సినిమా చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.

**కంటెంట్‌కు తోడైన భారీ వసూళ్లు**

సాధారణంగా మలయాళ సినిమాలు అంటే సహజత్వానికి దగ్గరగా ఉండి, తక్కువ బడ్జెట్‌తో రూపొందుతాయి. అయితే 2025లో ట్రెండ్ మారింది. కంటెంట్‌ను ఏ మాత్రం తగ్గించకుండానే, మేకింగ్ వాల్యూస్ పెంచి సినిమాలను గ్లోబల్ మార్కెట్‌కు తగ్గట్లుగా తీర్చిదిద్దుతున్నారు. దీనివల్ల ఇతర భాషల ప్రేక్షకులు కూడా మలయాళ సినిమాలపై మక్కువ చూపిస్తున్నారు. ఫలితంగా కేవలం కొన్ని వారాల్లోనే వందల కోట్ల వసూళ్లు సాధించడం మాలీవుడ్ మేకర్స్‌కు సాధ్యమవుతోంది.

**స్టార్ హీరోల పవర్, సక్సెస్ ఫార్ములా**

2025 సక్సెస్‌లో అక్కడి అగ్ర హీరోల పాత్ర ఎంతో ఉంది. వరుస విజయాలతో వారు బాక్సాఫీస్ వద్ద తమ సత్తా చాటుతున్నారు. ఒకవైపు సీనియర్ స్టార్స్, మరోవైపు యువ హీరోలు పోటీపడి మరీ హిట్లను అందిస్తున్నారు. కేవలం స్టార్ పవర్ మీదనే ఆధారపడకుండా, కథా బలమున్న సినిమాలకే ప్రేక్షకులు పట్టం కడుతున్నారు. థ్రిల్లర్స్, సోషల్ డ్రామాలు, యాక్షన్ ఎంటర్టైనర్స్ ఇలా అన్ని జానర్లలోనూ సినిమాలు సక్సెస్ సాధించడం విశేషం.

**భారతీయ సినీ పరిశ్రమలో హాట్ టాపిక్**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా మాలీవుడ్ సాధిస్తున్న ఈ అద్భుతమైన వృద్ధి గురించి చర్చ జరుగుతోంది. టాలీవుడ్, కోలీవుడ్ వంటి పెద్ద ఇండస్ట్రీలు కూడా మలయాళ సినిమాల మేకింగ్ స్టైల్, వారి సక్సెస్ రేటును గమనిస్తున్నాయి. కేవలం మాతృభాషలోనే కాకుండా, డబ్బింగ్ రూపంలో ఇతర భాషల్లోనూ ఈ సినిమాలు సత్తా చాటుతున్నాయి. 202లో మాలీవుడ్ మరిన్ని అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ జోరు చూస్తుంటే భవిష్యత్తులో మలయాళ సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తాయని అర్థమవుతోంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**